క్లుప్తంగా

ఏటీఎంల వద్ద తిప్పలు



టంగుటూరులో ఏటీఎం వద్ద వృద్ధులు

టంగుటూరు: టీడీపీ నాయకుడు చంద్రబాబు చేసిన నిర్వాకం వలన వృద్ధాప్య పింఛన్లు నేరుగా బ్యాంకు అకౌంట్లోకి వేయడంతో వృద్ధులు ఏటీఎం, బ్యాంకుల వద్ద గురువారం బారులు తీరి అవస్థలు పడ్డారు. వృద్ధులు కిలోమీటర్ల దూరం నుంచి ఆటోలు, బస్సుల్లో ప్రయాణించి డబ్బులు కోసం ఎదురు చూశారు. గత నెల సచివాలయాల వద్ద ఇప్పుడు బ్యాంకు ఖాతాలకు జమ అయ్యేలా చేసి ఇలా అవస్థలు పడటానికి కారణమైన చంద్రబాబుకు పింఛనుదారులు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.

పొగాకు గరిష్ట ధర రూ. 296



కొండపిలో వేలం నిర్వహిస్తున్న వేలం నిర్వహణాధికారి సునీల్ కుమార్

కొండపి (మర్రిపూడి): కొండపి వేలం కేంద్రంలో గురువారం పొగాకు గరిష్ట ధర రూ. 296 పలికిందని వేలం నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. గరిష్ట ధర రూ. 296, కనిష్ట ధర రూ. 210, సరాసరి ధర రూ. 256.38 గా పలికింది. 25 మంది వ్యాపారులు వేలంలో పాల్గొన్నారు.

పొగాకు అత్యధిక ధర రూ. 295

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో గురువారం జరిగిన వేలంలో పొగాకు అత్యధిక ధర రూ. 295 పలికింది. 977 బేళ్లను వేలాని తీసుకురాగా 835 కొనుగోలు జరిగగా, 142 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. గరిష్ట ధర రూ. 295 పలకగా, కనిష్ట ధర రూ. 210 పలికింది.

సాగు నీటి సమస్య తలెత్తకుండా చూసుకోండి



మాట్లాడుతున్న ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం

టంగుటూరు: వేసవి కాలంలో తాగు, సాగు నీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఎండలు తీవ్రంగా ఉన్నాయని, వడదెబ్బ నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో చెట్లు నాటుకోవడం ద్వారా వర్షాలు పడి అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవ్వకుండా ఉంటాయన్నారు. అనంతరం అధికారులు ఆయా శాఖలపై చేస్తున్న అభివృద్ధి పనుల వివరాలు తెలిపారు. ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ, జెడ్పీటీసీ మన్నం అరుణకుమారి, మండల అన్ని శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

మహారుద్రపీఠాన్ని సందర్శించిన అధికారులు



ఎండోమెంట్ ఏసీ జనార్దన్‌ను సన్మానిస్తున్న అర్చకులు సుబ్బారావు

పీసీపల్లి: మండల పరిధిలోని పెదయిర్లపాడులో వెలసిన మల్లేశ్వర స్వామి దేవస్థానం మహారుద్రపీఠాన్ని గురువారం దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ జనార్దనరెడ్డి సందర్శించారు. వీరికి ఆలయ అర్చకులు పలుకూరి సుబ్బారావు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయం నిర్మాణ వివరాలను సుబ్బారావును అడిగి తెలుసుకున్నారు. ఆలయ భూములు బీడుభూములుగా మారడంతో ఆలయానికి ఆదాయం తగ్గిపోయిందని, నిధుల కొరతతో ఆలయ నిర్మాణం ఆగిపోయిందని అర్చకులు సుబ్బారావు వివరించారు.

ఉపాధ్యాయ లోకానికి దాచూరి కృషి ఎనలేనిది



దాచూరి రామిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

పొమూరు: ఉపాధ్యాయ లోకానికి దాచూరి రామిరెడ్డి కృషి ఎనలేనిదని యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి షేక్.పాదుషా అన్నారు. స్థానిక యూటీఎఫ్ భవన్‌లో గురువారం దాచూరి రామిరెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. యూటీఎఫ్ నేతలు డి.ఉదయ్‌కుమార్, ఎం శ్రీనివాసరాజు, పేటా తిరుపతిరెడ్డి, జే.వి.ఎస్. గురునాదప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనను విజయవంతం చేయండి

● మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు

కనిగిరి రూరల్: ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కనిగిరి రానున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు, నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్‌ల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. ఎన్నికల ప్రచార బహిరంగ సభకు పార్టీ శ్రేణులు వేలాదిలా తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ మేరకు ప్రజాప్రతినిధులు, నాయకులతో మాట్లాడి తగు సూచనలిచ్చారు. తొలుత వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, పార్టీ డిప్యూటీ రీజనల్ కో ఆర్డినేటర్ టీజేఆర్ సుధాకర్‌బాబు, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డిలు చింతలచెరువు క్యాంపు కార్యాలయంలో మాట్లాడారు. సీఎం పర్యటనకు ఏ విధంగా ఏర్పాట్లు చేయాలో చర్చించుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ చింతం గుంట్ల సాల్మన్‌రాజు, వాసవీసత్ర సముదాయాల జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ పెరుగు మురళీ, తమ్మినేని సుజాత, ఎస్కే జిలాని, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, చింతం శ్రీనివాసుల యాదవ్, ఎస్కే ఖాజా, ఎస్కే ఫయాజ్, పోలిచర్ల రహీం, సయ్యద్ నాయబ్ రసూల్, దేవకి రాజీవ్, ఖాశింసా, డాక్టర్ రసూల్, రహిమాన్, నాగూర్‌వలి, మాదాల సుబ్బారావు, సత్యవతి, అరుణోధర్, పెన్నా ఏడుకొండలు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బొర్రారెడ్డి

పీసీపల్లి: ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కనిగిరికి వస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి కోరారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో గురువారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పాలనకు ప్రజలంతా మరోసారి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మండలం నుంచి అధిక సంఖ్యలో నేతలు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని కోరారు.

హనుమంతునిపాడు: కనిగిరిలో శుక్రవారం జరిగే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రచార సభకు మండలం నుంచి నాయకులు భారీగా తరలిరావాలని ఎంపీపీ గాయం సావిత్రి, పార్టీ మండల అధ్యక్షుడు యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

వెలిగండ్ల: కనిగిరిలో శుక్రవారం జరిగే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రచార సభను విజయవంతం చేయాలని జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, ఎంపీపీ రామన మహాలక్ష్మి, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి తెలిపారు. మండలంలోని వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, సచివాలయ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని వారు కోరారు.

జగనన్న ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట



గన్నవరంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దద్దాల మంజుభార్గవి

వెలిగండ్ల: జగనన్న ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేశారని కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణయాదవ్ సతీమణి దద్దాల మంజుభార్గవి అన్నారు. మండలంలోని గన్నవరం, చెన్నంపల్లి, గండ్లోపల్లి గ్రామాల్లో గురువారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత బ్యాలెట్ పేపర్ నమూనాను చూపిస్తూ ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా మంజుభార్గవి మాట్లాడుతూ సంక్షేమ పథకాలను నేరుగా మహిళల బ్యాంక్ ఖాతాలకే జమచేశారన్నారు. మహిళా పొదుపు సంఘాలకు చెప్పిన రుణమాఫీ చేశారని అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో మహిళలంతా జగనన్నకు అండగా ఉండాలన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణయాదవ్, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, వెలిగండ్ల సర్పంచ్ టి.సురేష్, నాయకులు వై నాగూర్‌యాదవ్, యెలికె నారాయణ, టి.నాని, మల్లెబోయిన తిరపతయ్య, గోనా జేమ్సు, కె.వెంకట్రామయ్య పాల్గొన్నారు.

అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ మంత్రి సురేష్



ఊళ్లపాలెం మత్స్యకార పాలెంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బత్తుల సుప్రజ

సింగరాయకొండ: అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అని.. ఆయన గెలుపు కోసం కృషి చేయాలని ఆర్టీసీ నెల్లూరు జోన్ చైర్మన్ బత్తుల సుప్రజ విజ్ఞప్తి చేశారు. మండలంలోని ఊళ్లపాలెం పంచాయతీ దేవలం పల్లెపాలెం, బేసిన్ పల్లెపాలెం, బావివద్ద పాలెంలో గురువారం సాయంత్రం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. కొండపి నియోజకవర్గంతో పాటు సింగరాయకొండ మండలం ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీలు పురిణి శ్రీనివాసులరెడ్డి, తంబు ఆదినారాయణ, తంబు రఘురామయ్య, కారాని నాగేశ్వరరావు, శింగోతు గోవిందు, అవనిగడ్డ పున్నయ్య, పీవీ రెడ్డి, పాకనాటి రమణారెడ్డి, చాపల నారాయణ, కన్నా మోహన్‌రావు, గొల్లపోతు శ్రీను, కొక్కిలిగడ్డ బ్రహ్మయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి



నమూన బ్యాలెట్ గురించి ప్రజలకు వివరిస్తున్న ఆదిమూలపు విశాల్



ఎన్నికల ప్రచారంలో మంత్రి సురేష్ కుమార్తె ప్రిస్టి

సింగరాయకొండ: మండలంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేసి ప్రజల ఇబ్బందులు తీరుస్తామని మంత్రి సురేష్ గెలుపుకోసం ఆయన కుమార్తె ప్రిస్టి గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలోని బాలయోగినగర్‌లో గురువారం సాయంత్రం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ గెలుపుకోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలో వీధిలైట్లు, తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని, పంచాయతీని మున్సిపాలిటీగా అభివృద్ధి చేసి పార్కుల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ సారిస్తామని వివరించారు. ఈ సందర్భంగా ప్రిస్టిని బాలాజీ నగర్ వాసులు ఘనంగా సత్కరించారు. పార్టీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు రాచగర్ల పిచ్చయ్య యాదవ్, యనమల మాధవి, పామర్తి మాధవరావు, షేక్ సర్దార్ బాషా, మసనం వెంకట్రావు, ప్రసాద్ పాల్గొన్నారు.

కొండపి అభివృద్ధి మంత్రి సురేష్‌తో సాధ్యం

కొండపి (సింగరాయకొండ): నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కి ఓటు వేసి గెలిపించాలని మంత్రి సురేష్ తనయుడు ఆదిమూలపు విశాల్ ఓటర్లను అభ్యర్థించారు. కొండపి ఎస్సీ కాలనీలో గురువారం నిర్వహించిన ప్రచారంలో మాట్లాడారు. తన తండ్రి సురేష్ మూడు సార్లు ఎమ్మెల్యేగా, జగన్ మోహన్ రెడ్డి పభుత్వంలో మంత్రిగా పనిచేశారన్నారు. ఇక్కడ ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన నాలుగు నెలల కాలంలోనే నియోజకవర్గంలో పలు సమస్యలు పరిష్కరించారని వివరించారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలున్నాయని, ఆ ప్రకారం నియోజకవర్గ సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆరికట్ల కోటిలింగయ్య, జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, మండల సీనియర్ నాయకులు బొక్కిసం సుబ్బారావు, ఆరికట్ల హరినారాయణ, రాయుడు, శివరాం, వసంత్, కొర్నేలు, ప్రేమ్ కుమార్, రాకేష్ పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా



ఎంపీడీఓ జలజాక్షికి రాజీనామా పత్రాలను అందిస్తున్న ఎడ్లూరపాడు వలంటీర్లు



కూచిపూడిలో రాజీనామా పత్రాలను అందజేస్తున్న వలంటీర్లు



ఎంపీడీఓకు రాజీనామా పత్రాలు అందిస్తున్న వలంటీర్లు



కొండపి-1 సచివాలయంలో రాజీనామా చేస్తున్న వలంటీర్లు



రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శికి ఇస్తున్న కలికవాయ గ్రామ వలంటీర్లు



పాకల గ్రామ వలంటీర్లు

ఉలవపాడు: మండల పరిధిలోని చాగల్లు గ్రామానికి చెందిన ఇద్దరు వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. ఈమేరకు రాజీనామా పత్రాలను ఉలవపాడులో ఎంపీడీఓ విజయకుమారికి అందజేశారు. వలంటీర్లు కట్టా శ్రావణి, లేళ్లపల్లి రాజేశ్వరి రాజీనామా చేశారు. ఎన్నికల వేళ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండి పని చేయలేకపోతున్నామని ఈ అడ్డంకిని అధిగమించడానికి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. సర్పంచ్ లతా చంద్రశేఖర్ కుకూడా అందించినట్లు తెలిపారు.

మర్రిపూడి: మండలంలోని వలంటీర్‌లు మూకుమ్మడిగా రాజీనామా చేస్తున్నారు. బుధవారం మండలంలోని కూచిపూడిలో 13 మంది, నర్సరాజుపాలెంలో ముగ్గురు, గుండ్లసముద్రం పంచాయతీలో 5 మంది స్వచ్ఛందంగా వలంటీర్ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఆయా పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు మద్దతుగా నిలిచి, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పార్టీ కార్యకలాపాలల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, దొద్దాల మల్లికార్జున, బోద రమణారెడ్డి, మాచేపల్లి నాగయ్య, ఉప్పేలమూరి చెన్నారెడ్డి ఉన్నారు.

జరుగుమల్లి: మండలం పరిధిలోని ఎడ్లూరపాడు పంచాయతీ పరిధిలో పని చేస్తున్న 11 మంది గ్రామ వలంటీర్లు తమ ఉద్యోగానికి గురువారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను జరుగుమల్లి ఎంపీడీఓ కె. జలజాక్షికి గురువారం అందజేశారు. చంద్రబాబు చేస్తున్న వ్యాఖ్యలకు, టీడీపీ వారి తీరుకి మనస్తాపం చెంది నిరసిస్తూ రాజీనామా చేసినట్లు తెలిపారు.

76 మంది వలంటీర్ల రాజీనామా

కొండపి (సింగరాయకొండ): మండల పరిధిలోని 76 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా మూకుమ్మడి రాజీనామాలు చేశారు. వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో పాల్గొనకూడదని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 2024లో తిరిగి జగన్‌మోహన్ రెడ్డిని రెండో సారి ముఖ్యమంత్రి చేయాలనే లక్ష్యంతో, కొండపి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గెలుపు కోసం తమ వంతుగా కృషి చేస్తామన్నారు. వెన్నూరులో 14 మంది, మూగచింతలలో 14 మంది, చోడవరంలో 08 మంది, పెరిదేపిలో 13 మంది, పెట్లూరు లో 16 మంది, కొండపి-1 సచివాలయంలో 11 మంది రాజీనామా చేశారు.

26 మంది..

సింగరాయకొండ: మండలంలోని కలికవాయ, పాకల గ్రామానికి చెందిన 26 మంది గ్రామ వలంటీర్లు గురువారం రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులుకు, పాకల గ్రామ వలంటీర్లు 12 మంది పంచాయతీ కార్యదర్శి సుభానికి అందజేశారు. జగనన్న సీఎం కావటమే లక్ష్యంగా డాక్టర్ ఆదిమూలపు సురేష్, చెవిరెడ్డి భాస్కరరెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని వివరించారు.

జగనన్నతోనే పేదల సంక్షేమం



ఆవులవారిపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



జి.చెన్నంపల్లె కాలనీలో ప్రచారంలో నేతలు

హనుమంతునిపాడు: జగనన్నతోనే పేదలకు సంక్షేమం సాధ్యమవుతుందని ఎంపీపీ గాయం సావిత్రి అన్నారు. మండలంలోని తిమ్మారెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని ఆవులవారిపల్లిలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరత్నాల పథకాల ద్వారా పేదలకు ఆర్థిక భరోసా కల్పించిన వ్యక్తి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకుంటేనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేశపోగు గురప్రసాదు, వైస్ ఎంపీపీ రుద్రపాటి శోభ, మహిళా సంఘ అధ్యక్షురాలు కస్తాలబేబి, గాయంవారిపల్లి సర్పంచ్ రామక్రిష్టారెడ్డి, నాయకులు కస్తాల బాలాజ, మారంరెడ్డి వెంకటేశ్వర్లు, సానికొమ్ము వెంకటేశ్వరెడ్డి, తాతిరెడ్డి రామిరెడ్డి, ఎస్ రామిరెడ్డి, తిరిపాలు, ఎలిక తిరుపతయ్య పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పొమూరు): పేదల సంక్షేమం, అభ్యున్నతికి కృషి చేస్తున్న వైఎస్సార్ సీపీని మరోసారి దీవించాలని పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లక్కిపోగు టోని ప్రకాష్ అన్నారు. మండలంలోని జి.చెన్నంపల్లి, అగ్రహారం ఎస్సీకాలనీలో ఇంటింటా పార్టీ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు సీఎం చేసుకునేందుకు ఫ్యాన్‌గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ దద్దాల నారాయణయాదవ్, ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో లక్కిపోగు ప్రసాద్, పలువురు పాల్గొన్నారు.

శ్రీరామునికి ప్రత్యేక పూజలు



సీతారాముల వారిని మల్లెపూలతో అలంకరించిన దృశ్యం

సింగరాయకొండ: స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో గురువారం శ్రీరామనవమి పండగను పురస్కరించుకుని సీతారాముల వారికి పదహారు రోజుల పండగ కార్యక్రమం నిర్వహించారు. సీతారాముల విగ్రహాలను మల్లెపూలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోలాటం ప్రదర్శన ఆకట్టుకుంది. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయగా పెద్ద సంఖ్యలో మహిళలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సంక్షేమ రాజ్యం మళ్లీ తెచ్చుకుందాం



సీతారాంపురంలో ప్రచారం చేస్తున్న చింతలచెరువు సత్యనారాయణరెడ్డి

హనుమంతునిపాడు: జగనన్న సంక్షేమ రాజ్యం మళ్లీ తెచ్చుకుందామని రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి అన్నారు. మండలంలోని సీతారాంపురం పంచాయతీలో గురువారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలను తీసుకువచ్చి ప్రజల ఇంటి ముంగిటకే సేవలను దరిచేర్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. జగన్ మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో అవినీతిరహితంగా పారదర్శకంగా పాలన అందించారన్నారు. నవరత్నాలతో ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిందన్నారు. కార్యకర్తలను ఇళ్లకు వెళ్లి పలకరించారు. ఎమ్మెల్యేగా దద్దాల నారాయణ, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర రెడ్డిలను గెలిపించాలని కోరారు. అనారోగ్యంతో మంచం పట్టి బాధపడుతున్న మల్లెబోయిన వెంకటేశ్వర్లు వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. సర్పంచ్ మారంరెడ్డి రవీంద్రరెడ్డి, గ్రామస్తులు రమణారెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులరెడ్డి ఉన్నారు.

పింఛన్ల కోసం కష్టాలు



సింగరాయకొండ కెనరాబ్యాంకులో బారులు తీరిన జనం

సింగరాయకొండ: చంద్రబాబు పుణ్యమా అని మే నెల కూడా అవ్వా, తాతలకు పింఛన్ కష్టాలు తప్పటం లేదు. గత నెలలో ఎండలో గ్రామ సచివాలయంకు వెళ్లి తెచ్చుకుంటే మే నెలలో ఎండలో బ్యాంకులకు వెళ్లి తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది. లబ్ధిదారులు రూ. 10 నుంచి రూ. 100 ఆటో చార్జీలు పెట్టుకుని బ్యాంకుల గురువారం పడిగాపులు కాశారు. డీఆర్‌డీఏ పీడీ వసుంధర పలు బ్యాంకుల సిబ్బందికి సూచనలు చేశారు. యూనియన్ బ్యాంకు సమీపంలో ఫించన్ దారులకు అప్లికేషన్ రాయాలంటే 20 రూపాయలు తీసుకుంటున్నారని ఫిర్యాదులు రావటంతో ఎంపీడీఓ నగేష్‌కుమారి సచివాలయ సిబ్బందిని 5 గురిని ఏర్పాటు వారి ఇబ్బందులు తీర్చింది.